# ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి

● రైతులకు న్యాయం చేయాలని బాలాపూర్, మహేశ్వరం మండల తాసీల్దార్ కార్యాలయాల ఎదుట రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

బడంగ్‌పేట, ఆగస్టు 22 : ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ మహేశ్వరం, బాలాపూర్ తాసీల్దార్ కార్యాలయాల ఎదుట రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే పి. సబితారెడ్డి ఆదేశాల మేరకు రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలతో హోరెత్తించారు. తాసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. నాదర్‌గుల్‌లో ఉన్న భాగ్యనగర్ రైతు సేవా సహకారం సంఘంలో ఉన్న 204 మంది రైతులకు రుణ మాఫీ కాలేదని వివరించారు. రుణమాఫీ కాని రైతులు జాబితాను తాసీల్దార్‌కు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద శాతం రైతులకు రుణమాఫీ ఎక్కడైయిందో చూపించాలన్నారు. కొంత మందికి రుణమాఫీ చేసి అందరికీ చేసిన్నట్లు కాకిలెక్కలు చెప్తున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. రైతు బందు వేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో మలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు కూడా ఇవ్వలేదన్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజునాయక్, బడంగ్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మీర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, భాగ్యనగర్ రైతు సేవా సహకారం సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు శివకుమార్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు విజయ లక్ష్మి, మీర్‌పేట బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు జలాల్పూర్ సునితా బాల్ రాజ్, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, బీమిడి జంగారెడ్డి, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘా లనాయకులు తదితరులు ఉన్నారు.

మహేశ్వరంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

## దివ్యాంగులకు వివాహం

సాయికుమార్, దీపికలకు మంగళసూత్రం, పట్టు వస్త్రాలు అందజేస్తున్న ఆలయ ట్రస్టు చైర్మన్ శ్యాంకుమార్, మాజీ చైర్మన్ గుండ మల్లయ్య తదితరులు

ఎల్బీనగర్, ఆగస్టు 22 : దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం దివ్యాంగులైన సాయికుమార్, దీపికలకు సాయిబాబా ఆలయ ప్రాంగణంలో వివాహం జరిపించారు. వధూవరులకు సాయిబాబా సంస్థాన్ మాజీ చైర్మన్ గుండ మల్లయ్య స్వంతంగా మంగళ సూత్రం, పట్టు వస్త్రాలను అందజేశారు. బాబా ఆలయం ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వివాహాన్ని ఘనంగా జరిపించారు. బంధుమిత్రులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్టు చైర్మన్ శ్యామ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు గుండ మల్లయ్య, కోశాధికారి పూర నర్సింహా గుప్త, శ్యామలరావు పాల్గొన్నారు.

## అనాథ యువతి వివాహం ..

వధూవరులను ఆశీర్వదిస్తున్న శ్రీనివాస్, అనిల్‌కుమార్

సైదాబాద్, ఆగస్టు 22 : అనాథ యువతి వివాహం రూపాయి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో వైభ వంగా జరిగింది. గురువారం సైదాబాద్‌లోని ఆర్య ఈ వెంట్స్‌లో జ్యోతి వివాహం పవన్‌కుమార్‌తో నిర్వహించారు. రూపాయి ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, అరుణ దంపతులు వధూవరులకు అవసరమైన వస్తువులు, సామగ్రిని అందజేశారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆదర్శ వివాహాన్ని దాతలు అందించే ఒక్క రూపాయి సహకారంతో చేస్తున్నామని తెలిపారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ప్రతినిధి పెద్ది శంకర్, జగిని శ్రీనివాస్, యడవల్లి బాలరాజ్, విజయ్‌కుమార్ అగర్వాల్, డి. వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్

మన్సూరాబాద్, ఆగస్టు 22: పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చింది. రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, మేడిపల్లి గ్రామానికి చెందిన మోటం గణేశ్, జగదాంబ దంపతుల కుమార్తె మౌనిక వివాహం ఇటీవల నిశ్చయమైంది. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిపై కొందరు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంల్లో పెండ్లికూతురు మౌనికకు పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కావెలి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కత్తా ఘటన నిందితులను ఉరితీయాలి

● అనీబిసెంట్ మహిళా కళాశాల విద్యార్థుల నిరసన ర్యాలీ

కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ దిల్‌సుఖ్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అనిబీసెంట్ కళాశాల విద్యార్థులు

మలక్‌పేట, ఆగస్టు 22 : కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, దారుణ హత్య ఘటనను నిరసిస్తూ దిల్‌సుఖ్‌నగర్‌లో అనీబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. 500 మంది విద్యార్థినులు రేప్ నాట్ సెక్స్, రేపిస్ట్స్ ఆర్ టెర్రరిస్ట్స్, ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన గళాన్ని వినిపించారు. గడ్డిఅన్నారం చౌరస్తాలోని కళాశాలనుంచి ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, రాజీవ్ చౌక్‌నుంచి కళాశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లీ మాట్లాడుతూ.. కలోకత్తాలో వైద్యురాలిపై జరిపిన మానవ మృగాల పాశవిక దాడి అత్యంత హేయనీయమని, సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఆ మృగాల దాడిని చివరి శ్వాసవరకు ఎదుర్కొని అసువులు బాసిన వైద్యురాలి కన్నీటిగాథ ప్రతిఒక్క గుండెను పిండిచేసిందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా సమాజంలో మహిళలకు రక్షణ కరువైందని ఈ సంఘటన రుజువు చేస్తుందన్నారు. కోర్టులు, చట్టాల పేరుతో కాలయాపన చేస్తూ ఈ మృగాలను కాపాడేందుకు కొందరు స్వార్థ రాజకీయ పరులు వారికి అండగా నిలవడం సభ్య సమాజం సిగ్గుతో తల దించుకునేలా ఉందని అన్నారు. ఈ దాడికి పాల్పడిన మానవ మృగాలను వెంటనే బహిరంగంగా ఉరి తీయాలని అప్పుడే మృతురాలి ఆత్మ శాంతిస్తుందని అన్నారు. ఈ ఘటన ఆడ బిడ్డలు ఉన్న ప్రతి కుటుంబాన్ని కలవర పెడుతుందని, నిందితులను వెంటనే ఉరి తీయాలని, లేని పక్షంలో ఎన్‌కౌంటర్ చేయాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవీందర్, అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించాలి

రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 22: మన్సూరాబాద్ నుంచి ఆటోనగర్ మీదుగా పోచంపల్లికి వెళ్లే మార్గంలోని పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌కు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వినతిపత్రం సమర్పించారు. పాత పోచంపల్లి లింక్ రోడ్డును పునరుద్ధరిస్తే మన్సూరాబాద్ ప్రాంతం నుంచి వెళ్లే వాహనాలు నేరుగా ఔటర్ రింగ్‌రోడ్డుకు చేరుకుంటాయని వివరించారు. 20 సంవత్సరాల క్రితం అటవీశాఖ అధికారులు బంద్ చేసి ప్రహరీ నిర్మించారని, ఈ రోడ్డును పునరుద్ధరించడం వలన వంద కాలనీల ప్రజలతో పాటు కామినేని నుంచి ఔటర్ రింగ్‌రోడ్డుకు వెళ్లే వాహనదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే సుష్మ చౌరస్తా మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. వెంటనే స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారని తెలిపారు. రోడ్డు పునరుద్ధరణకు తీసుకోవా ల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించాలని త్వరలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ హామీనిచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, నాయకులు జ్ఞానేశ్వర్‌సింగ్, కొండల్‌రెడ్డి, అశోకప్ప, పాతూరి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## రాఘవేంద్రస్వామి ఆలయంలో ఆరాధన కార్యక్రమం

ఆరాధనోత్సవాలలో పాల్గొన్న ఈటల రాజేందర్

వనస్థలిపురం, ఆగస్టు 22 : వనస్థలిపురంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో గురువారం ఆరాధన ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఆలయ గురువు లక్ష్మీనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, రఘురాం నేత, ప్రేమ్ నాథ్, శ్రీనివాస్ శర్మ, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాలు సాఫీగా సాగేలా చర్యలు

నాగోల్ చెరువులో వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ

మన్సూరాబాద్, ఆగస్టు 22: నాగోల్ చెరువు ప్రాంగణంలోని కొలనులో వినాయక నిమజ్జనాలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ తెలిపారు. వినాయక నిమజ్జనాల ఏర్పాటులో భాగంగా గురువారం నాగోల్ డివిజన్ పరిధి నాగోల్ చెరువు ప్రాంగణంలోని కొలనును పోలీసు అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ.. వినాయకులను నిమజ్జనాలు చేసేందుకు చెరువుకు వచ్చే మార్గంలో రోడ్లలో ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయాలని సంబంధిత అధికారులను కోరారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనాల సందర్భంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. కొలను పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోల్ పీఎస్ సీఐ సుధీర్‌క్రిష్ణ, ట్రాఫిక్ సీఐ జగదీశ్, ఈఈ రమేశ్‌బాబు, ఏఈ రాకేశ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానాంజనేయ స్వామికి సినీనటి రోజా పూజలు

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామివారికి ముడుపు సమర్పిస్తున్న ఆర్‌కే రోజా

చంపాపేట, ఆగస్టు 22 : కర్మన్‌ఘాట్ ధ్యానాంజనే స్వామి ఆలయాన్ని సినీనటి రోజా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, అమెను ఆలయంలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం అమె స్వామివారికి పూజలు నిర్వహించి ముడుపు సమర్పించారు. ఆలయ పండితులు అమెకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అర్చకులు చిన్న అంబయ్య, సంతోశ్ శర్మ, శ్రావణ్, ధర్మకర్తలు చాతిరి మధుసాగర్, మేక సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

సార్లరావులపల్లి తండాలో హోమం చేస్తున్న మాజీ సర్పంచ్ రజితనాయక్

కందుకూరు, ఆగస్టు 22 : మండల పరిధిలోని సార్లపల్లి గ్రామంలో కన్నుల పండవగా పెద్దమ్మ తల్లి విగ్రహ పతిష్ఠాపన నిర్వహించారు. మాజీ సర్పంచ్ గిరిజన నాయకులు రజిత ప్రవీన్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజను పండితుల అట్టహాసంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భూమి పూజలో పాల్గొని హోమం నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజనులు శ్రీనునాయక్, భీమానాయక్, లక్పతి, కవిత శ్రీరామ్, జోషి, సోమ్లానాయక్, సుమన్, శ్రీనివాస్. లచ్చిరాం, రాజేశ్, హరిలాల్, రఘుపతి పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పూజలు

ఆలయంలో బాలుడికి తులాభారం వేస్తున్న భక్తులు

ఎల్బీనగర్, ఆగస్టు 22 : దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం 'తులాభారం' నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయాన్ని సందర్శిం తమ కోర్కెలను నెరవేర్చుకున్న భక్తులు తులాభారం వేసుకుని ఆలయానికి విరాళాలు చెల్లించేందుకు నూ తనంగా తులాభారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం ఉదయం ఏడున్నర గంటలకు దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డీసాయిబాబా సంస్థాన్ ట్రస్టు చైర్మన్ బీవీ శ్యాంకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంకుమార్ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆలయ ట్రస్టు కార్యవర్గ సభ్యులు పద్మాకర్ ఆత్రే, ఎం. శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో వైభవంగా బోనాలు

కందుకూరులో వైభవంగా బోనాలు నిర్వహించారు. సాయంత్రం బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. శివసత్తులు పూనకాలు, యువకుల కేరింతలు, డప్పు చప్పుల్ల నడుమ ఆడపడుచులు మట్టి కుండల్లో ఏర్పాటు చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి, మొక్కలను తీర్చుకున్నారు. ప్రజాప్రతినిధులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. – కందుకూరు, ఆగస్టు 22

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న కందుకూరు పంచాయతీ కార్మికులు

కందుకూరు, ఆగస్టు 22 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభత్వం పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. మండల పరిషత్ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఎంపీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే వేతనాలను చెల్లించి గుర్తింపు కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్. నర్సిం హ, రాములు, యాదయ్య, జంగయ్య, మల్లేశ్, జంగమ్మ, లక్ష్మమ్మ, రాధిక, సుమిత్ర అలివేలు, రాణి, భాగ్యలక్ష్మి, మమత పాల్గొన్నారు.

## కుక్కకాటుకు గురికాకుండా ప్రజలను చైతన్యం చేయాలి

ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో కుక్కకాటుపై ముద్రించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప కమిషనర్లు, అధికారులు

ఎల్బీనగర్, ఆగస్టు 22 : కుక్కకాటుకు గురి కాకుండా ప్రజలను చైతన్యం చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గురువారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో కుక్కకాటు నియంత్రణపై ఐదు సర్కిళ్ల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పాటిల్ మాట్లాడుతూ.. పెంపుడు కుక్కలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని, వంద శాతం వీధి కుక్కలను నియంత్రించాలని సూచించారు. ప్రజల్లో రేబీస్ వ్యాధి నివారణ కోసం అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కుక్కకాటు నియంత్రణపై ప్రజల అవగాహన కోసం రుపొందించిన కరపత్రాలను జోనల్ కమిషనర్ ఉప కమిషనర్లు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఉప కమిషనర్ ముకుందరెడ్డి, హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎల్బీనగర్ ఉప కమిషనర్ రేహన సుల్తానా, సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాత, ఉప్పల్ ఉప కమిషనర్ ఆంజనేయులు, సీనియర్ ఎంటమాలజిస్ట్ రజిని, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రణదీర్, డిప్యూటీ ప్రాజెక్ట్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో జోనల్ కమిషనర్ పర్యటన

కొత్తపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్బీనగర్, ఆగస్టు 22 : కొత్తపేట డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, భరత్‌నగర్ కాలనీల్లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కార్పొరేటర్ పవన్‌కుమార్‌తో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వర్షాకాలంలో వరద నీటి ఉధృతి ఉన్న సమయంలో బస్తీల్లోని ఇండ్లలోకి నీరు చేరుతోందని, వరదనీరు వెళ్లేలా నాలాలను ఏర్పాటు చేయాలని వారు జోనల్ కమిషనర్‌ను కోరారు. భరత్‌నగర్‌లలోని నాలాల్లో మట్టి పూడిక పేరుకు పోయిందని, వరదనీరు వెళ్లేలా పూడిక తీయించాలని కోరారు. బస్తీల్లో పారిశుధ్య సమస్యతో పాటుగా దోమల ఉధృతి తీవ్రంగా ఉందని అన్నారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని బస్తీలలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జల మండలి డీజీఎం రవీంద్రనాథ్, సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత, ఏఈ మాతృ నాయక్, కాలనీవాసులు స్వామి, దుర్గేశ్, భిక్షపతి, మల్లేశ్, కొర్లపల్లి స్వామి, కొత్త తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## పీజీ డిప్లామా.. ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 22: పీజీ డిప్లామా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ కోర్సు పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఫీజును వచ్చే నెల 5లోగా, రూ.300 అపరాధ రుసుముతో 12వరకు చెల్లించవచ్చన్నారు.

## ఎంసీఏ పరీక్ష తేదీల ఖరారు

ఎంసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎంసీఏ (సీబీసీఎస్) రెండు, నాలుగో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 30 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. వివరాలను వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూడాలి.

## లా కోర్సుల్లో ప్రవేశాలకు ఆహ్వానం

నేషనల్ ఇంటిగ్రేషన్ కోటా (ఎన్ఐక్యూ)లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, కాన్‌స్టిట్యూషనల్ , కార్పొరేట్ అండ్ సెక్యూరిటీస్, లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ లా విభాగాల్లో ఎల్ఎల్ఎం (డే), ఆల్టర్నేట్ డిస్ప్యూట్ రిసొల్యూషన్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఎకానమిక్ లా, తదితర విభాగాల్లో ఎల్ఎల్ఎం (ఈవినింగ్) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తులను వచ్చే నెల 10లోగా కళాశాలలో సమర్పించాలని పేర్కొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri G.Santosh Kumar Goud @ Gunde Gowni Santosh Kumar, S/o. G.Bala Goud, R/o. H.No. 16-42, Krishna Nagar Colony, Gaddiannaram Village, Saroornagar Mandal, Sai Baba Temple Road, Dilsukhnagar, Hyderabad, Ranga Reddy District was in the custody of all the Original Documents relating to his House bearing No. 16-42 on Plot No. 20 (Part), admeasuring 92.0 Sq.yards or 76.92 Sq.mtrs. in Sy.Nos. 229 and 230, Block No. 16, situated at Sri Krishna Nagar Colony, Gaddiannaram Village, Saroornagar Mandal, Sai Baba Temple Road, Dilsukhnagar, Hyderabad, R.R. District, but the **Original Registered Link Sale Deeds bearing Nos. 1469/1978, Dated 22-04-1978 and Sale Deed No. 11071/1988, Dated 08-09-1988** (Containing Cover) have been lost/misplaced by him while going to get Xerox Copies of the same near his House on 21-08-2024 and to that effect my client also taking necessary legal steps to that effect.

If any person or person(s) who came across the custody of the said **Original Registered Link Sale Deeds bearing Nos. 1469/1978, Dated 22-04-1978 and Sale Deed No. 11071/1988, Dated 08-09-1988** (Containing Cover), pertains to the said House Property **07-11-1986** (Containing Cover) be pleased to hand-over to the undersigned or to my client.

**Sd/- (K.HARISH REDDY), (K.SAI ANIRUDH REDDY),** Advocates
# H.No. 3-12-74/16, Behind Karur Vysya Bank, GSI Post, Mansurabad, L.B.Nagar, Hyderabad-68,
**Ph.No. 98492 96949.**